ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి: ఏసీపీ



ఘట్‌కేసర్: వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని మల్కాజ్‌గిరి ఏసీపీ నరేశ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎస్వీఎస్ ఫంక్షన్ హాల్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వినాయక ఉత్సవ కమిటీ సభ్యుల అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ వినాయక మండపాల్లో లడ్డు, అఖండ దీపం విషయంలో జాగ్రత్తపడాలని, ఎదులాబాద్ శ్రీలక్ష్మీనారాయణ చెరువు వద్ద నిమజ్జనం రోజు షీ టీంలను ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

తుమ్మచెరువు నిండింది..
వినాయకనగర్ మునిగింది..

భారీ వర్షం కురిసినా.. కాలనీల్లో నీరు పూర్తిగా వెళ్లేందుకు రెండు, మూడు గంటలు.. లేదా ఐదారు గంటలు పట్టొచ్చు.. కానీ వినాయక్ నగర్‌లో మాత్రం ఐదు రోజులైనా నీరు నిల్వ ఉండటంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఇళ్ల నుంచి కాలు బయటకు పెట్టాలంటే వరద నీటిలోంచి వెళ్లాల్సిందే.. ఉదయం స్కూళ్లకు వెళ్లే పిల్లలు మొదలుకొని అందరూ అవస్థలు పడుతున్నారు.



కాలనీ రోడ్లపై వరద నీరు

- 5 రోజులుగా జలదిగ్బంధంలోనే కాలనీ
- విసర్జన వ్యర్థాలు బయటకు వెళ్లక తిప్పలు
- ఇళ్లలోకి చేరుతున్న మురుగు నీరు
- ఆవేదన వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు

మేడ్చల్: భారీ వర్షాలకు తుమ్మ చెరువు నిండటం, తూము ద్వారా నీటిని దిగువకు వదలడంతో పట్టణంలోని వినాయక్‌నగర్‌లో పూర్తిగా నీళ్లు నిండాయి. పట్టణంలోని వినాయక్‌నగర్, ఆర్టీసీ కాలనీల పైభాగంలో తుమ్మచెరువు ఉంది. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువు పూర్తిగా నిండింది. దీంతో అధికారులు తూము ద్వారా నీటిని దిగువకు వదిలేశారు. తూము ద్వారా వినాయక్‌నగర్ రోడ్డు నంబర్–2 వరకు కాలువ చేసి నీరు డ్రైనేజీ ద్వారా వెళ్లే విధంగా ఏర్పాట్లు చేశారు. డ్రైనేజీలు కేవలం మురుగు నీరు వెళ్లేంత చిన్న సైజులో ఉండటంతో చెరువు నుంచి కిందకు వెళ్లే నీరంతా వినాయక్‌నగర్ రోడ్లపై నుంచి అయ్యప్ప గుడి వరకు ప్రవహిస్తూ హౌసింగ్ బోర్డు కాలనీలోని డ్రైనేజీలో కలిసి వాగులో చేరుతోంది.

వినాయక్‌నగర్ కాలనీ జలమయం

పైభాగంలో ఉన్న చెరువు నుంచి నీరు వదలడంతో వినాయక్‌నగర్ కాలనీ జలమయమైంది. ప్రధానంగా రోడ్డు నంబర్ –2 ప్రధాన రోడ్డు, కాలనీలో ఉన్న ఖాళీ స్థలాలు, అంతర్గత రోడ్లు నీటితో నిండిపోయాయి. ఎటు చూసినా నీరే కనిపిస్తోంది. మురుగుదొడ్ల నుంచి మురుగు, వ్యర్థాలు బయటకు వెళ్లకపోవడంతో తిప్పలు పడుతున్నారు. మాజీ ఎంపీపీ శ్యాంరావు, మాజీ జెడ్పీటీసీ శైలజ హరినాథ్ ఇళ్ల వద్ద నుంచి ఎల్లమ్మ గుడి మీదుగా అయ్యప్ప గుడి వరకు నీరు రోడ్లపై పారుతోంది. వినాయక్‌నగర్ రోడ్డు నంబర్–2లోని ఇళ్లన్నీ ఐదు రోజులుగా నీటిలోనే ఉన్నాయి. మున్సిపల్ అధికారులు కాలనీలో పర్యటించి ఏర్పాట్లు చేసినా ఫలితం లేకుండా పోయింది. శాశ్వత ఏర్పాట్లు చేస్తేనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని వినాయక్‌నగర్ వాసులు అంటున్నారు. ఇప్పటికైనా స్పందించాలని కోరుతున్నారు.





సర్పంచ్ కుర్చీలో సురేశ్



ఎదులాబాద్‌కు ఇద్దరు సర్పంచులా?

ఘట్‌కేసర్: ఉప సర్పంచ్ ఉప్పు లింగేశ్వర్‌రావును ఇన్‌చార్జి సర్పంచ్‌గా తాత్కాలికంగా నియమిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య ఈ నెల 4న ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఉప సర్పంచ్ లింగేశ్వర్‌రావు ఇన్‌చార్జ్ సర్పంచ్‌గా ఈ నెల 6న బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలో సర్పంచ్ సురేశ్ హైకోర్టుకు వెళ్లి తనకు ఎటువంటి నోటీస్ ఇవ్వకుండా, కారణం తెలపకుండా విధుల నుంచి తొలగించారని ఆరోపించి స్టే తెచ్చుకొని శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్‌గా అధికారిక కుర్చీలో కూర్చున్నాడు. కోర్టు నుంచి తెచ్చుకున్న స్టే ఆర్డర్‌ను కలెక్టర్, అదనపు కలెక్టర్, డీపీఓ, పంచాయతీ కార్యదర్శికి అధికారికంగా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నిస్తూ ఉప్పు లింగేశ్వర్‌రావు కూడా సర్పంచ్ కుర్చీలో కూర్చున్నాడు. దీంతో ఎదులాబాద్ గ్రామానికి ఇద్దరు సర్పంచులు ఉన్నారా.. అంటూ పలువురు చర్చించుకున్నారు.



సర్పంచ్ కుర్చీలో లింగేశ్వర్‌రావు

బీఆర్‌ఎస్‌లోకి భారీగా చేరికలు



బీఆర్‌ఎస్ కండువాలు కప్పుతున్న మంత్రి మల్లారెడ్డి



చెక్కులు అందుకున్న వారితో మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్: మండలంలోని గౌడవెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మేడ్చల్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, జెడ్పీటీసీ శైలజవిజయానందరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు దయానంద్‌యాదవ్, మాజీ అధ్యక్షుడు శ్రీనివాసరాజు, నాయకులు రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో సీసీ రోడ్డు

పట్టణంలోని తుమ్మ చెరువు కట్టపై సొంత నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన సీసీ రోడ్డును ప్రారంభించారు. గ్రంథాలయ ఆధునీకరణ కోసం రూ.67 లక్షలతో చేపడుతున్న జిల్లా గ్రంథాలయం ఆధునీకరణ పనులకు మంత్రి మల్లారెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమాల్లో గ్రంథాలయ చైర్మన్ దయాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ దీపికనర్సింహారెడ్డి కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మండలంలోని వివిధ గ్రామాలు, మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలకు చెందిన 89 మంది లబ్ధిదారులకు మంత్రి మల్లారెడ్డి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన చెక్కులను అందజేసి ప్రసంగించారు. కార్యక్రమంలో జిల్లా రైతు బంధు అధ్యక్షుడు నందారెడ్డి, ఎంపీపీ రజితరాజమల్లారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

కలెక్టరేట్ వద్ద దీక్షలో ఘట్‌కేసర్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి



సాక్షి, మేడ్చల్ జిల్లా: సమగ్ర శిక్షా ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులరైజ్ చేయాలని ఘట్‌కేసర్ ఎంపీపీ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. కనీస వేతన స్కేల్ అమలు చేసి సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా రూ.10 లక్షలు, ఆరోగ్య బీమా రూ.5 లక్షల సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట విద్యాశాఖ–సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు ఆయన మద్దతు ప్రకటించారు.

రైల్వే బ్రిడ్జి పనులను పూర్తి చేయించాలి



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

మేడ్చల్: మేడ్చల్ పట్టణంలో గిర్మాపూర్ రూట్లో అసంపూర్తిగా ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి బీజేపీ నాయకులు వినతి పత్రం సమర్పించారు. బీజేపీ నాయకులు కేంద్ర మంత్రిని కలిసి అసంపూర్తి బ్రిడ్జి వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించారు. మూడున్నర సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, త్వరగా పూర్తి చేయించాలని వారు మంత్రిని కోరారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు నాయకులు రాఘవరెడ్డి, రవీందర్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాబుగౌడ్, శ్రీపాల్‌రెడ్డి అపంజిరెడ్డి, అనిల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.


అత్వెల్లి ఆలయంలో కుంకుమార్చన



అత్వెల్లి ఆలయంలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు

మేడ్చల్: శ్రావణమాసం చివరి శుక్రవారం కావడంతో వివిధ ఆలయాలు, ఇళ్లలో మహిళలు పూజలు నిర్వహించారు. అత్వెల్లిలోని రాజరాజేశ్వరి ఆలయంలో కుంకుమార్చనతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. మేడ్చల్‌లోని ఆర్టీసీ కాలనీలోని తుమ్మ చెరువు కట్టమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ దీపికనర్సింహారెడ్డి, కౌన్సిలర్లు మానస శ్రవణ్‌కుమార్‌గుప్తా, సరితా మల్లేష్‌గౌడ్, ప్రియాంక మధుకర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్‌లో శరవేగంగా అభివృద్ధి పనులు



సంతోష్‌నగర్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీనివాస్

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ 8వ డివిజన్ సంతోష్‌నగర్ కాలనీవాసుల భాగస్వామ్యం, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ సహకారంతో చేపట్టే భూగర్భ డ్రైనేజీ పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. జవహర్‌నగర్‌లో శరవేగంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. మంత్రి మల్లారెడ్డి సహకారంతో జవహర్‌నగర్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. అభివృద్ధి పనుల్లో కాలనీవాసుల భాగస్వామ్యం ఎంతో అభినందనీయమన్నారు. రెడ్డిశెట్టి మహేష్, శ్రీమన్, సైదులు, భారతి, సుజాత, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి


సాక్షి, మేడ్చల్‌జిల్లా: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలను అందించి, పక్కా ఇళ్లను నిర్మించాలని ఘట్‌కేసర్ ఎంపీపీ, బీజేపీ నాయకుడు ఏనుగు సుదర్శన్‌రెడ్డి జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్‌ను కోరారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో అనేక సందర్భాల్లో సీఎం కేసీఆర్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై హామీ ఇచ్చారు కానీ, ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



ఘట్‌కేసర్: అవుషాపూర్ పాఠశాల ఉపాధ్యాయులను సర్పంచ్ కావేరి ఆ పాఠశాలలో శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రవి, వార్డు సభ్యులు పద్మ, నాయకులు మశ్చేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సాయిలు, ఉపాధ్యాయులు విశ్వశాంతి, శైలజ, సరిత, రాధా, వలంటీర్లు భార్గవి, సాహితీ పాల్గొన్నారు.

ఏసీఈ సైమాక్స్‌తో ఒప్పందం



ఏసీఈ ప్రిన్సిపల్ బీఎల్ రాజు, కంపెనీ సీఈఓ గౌరీ శంకర్

ఘట్‌కేసర్: అంకుషాపూర్ ఏసీఈ ఇంజినీరింగ్ కళాశాల సైమాక్స్ ఇన్ఫోటెయిన్‌మెంట్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీతో శుక్రవారం అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఏసీఈ ప్రిన్సిపల్ బీఎల్ రాజు, సీఎస్ఈ డీన్ విజయ సారథి, సైమాక్స్ కంపెనీ సీఈఓ గౌరీశంకర్ ఒప్పంద పత్రాలు అందుకున్నారు. ఒప్పందం ద్వారా రియాలిటీ ఆగ్మెంటెడ్, వర్చువల్, మిక్స్‌డ్ రంగంలో అడుగుపెట్టనున్నారు. కళాశాల ప్రధాన కార్యదర్శి గోపాల కృష్ణమూర్తి, జాయింట్ సెక్రటరీ పద్మావతి పాల్గొన్నారు.



జనహృదయనేతకు
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ సిహెచ్. నరసింహారెడ్డి గారు
శ్రీ చామకూర మల్లారెడ్డి గారు
కార్మిక ఉపాధి కల్పన & శిక్షణ నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రివర్యులు
జనహృదయనేత, ప్రజలమనిషి,
రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిలో
కీలక పాత్ర పోషిస్తున్న
మన రాష్ట్ర ప్రియతమ మంత్రి వర్యులు
శ్రీ చామకూర
మల్లారెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు.
శ్రీ సిహెచ్. గోపాల్ రెడ్డి గారు
CHAIRMAN,
CMR GROUP OF INSTITUTIONS
శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు
మల్కాజ్‌గిరి పార్లమెంట్,
కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్